నోటీస్ బోర్డు

ఉద్యోగాలు

సీఐఎల్‌లో సీనియర్ మెడికల్ స్పెషలిస్టులు

కోల్ ఇండియా లిమిటెడ్, కోల్‌కతా - 35 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. సీనియర్ మెడికల్ స్పెషలిస్ట్ 2. మెడికల్ స్పెషలిస్ట్
3. సీనియర్ మెడికల్ ఆఫీసర్
విభాగాలు: సర్జన్, ఫిజీషియన్, ఈఎన్‌టీ, రేడియాలజిస్ట్, డెంటిస్ట్, డెర్మటాలజిస్ట్ **అర్హత:** సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా లేదా పీజీతో పాటు పని అనుభవం. **వయసు:** సీనియర్ మెడికల్ స్పెషలిస్ట్‌కు 42 ఏళ్లు, సీనియర్ మెడికల్ ఆఫీసర్‌కు 35 ఏళ్లు. **వేతన శ్రేణి:** రూ.60,000 - రూ.1,80,000 **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 11-04-2024
వెబ్‌సైట్: https://www.coalindia.in/

ఎన్ఐటీటీటీఆర్‌లో పోస్టులు

చండీగఢ్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రిసెర్చ్ - శాశ్వత ప్రాతిపదికన 20 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. అకౌంట్స్ ఆఫీసర్: ఒక పోస్టు 2. సెక్షన్ ఆఫీసర్: 02 పోస్టులు
3. పర్సనల్ అసిస్టెంట్: 05 పోస్టులు 4. ఎస్టేట్ అసిస్టెంట్: ఒక పోస్టు
5. అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్: 04 పోస్టులు 6. సీనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్: 07 పోస్టులు **అర్హత:** పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా లేదా బ్యాచిలర్ డిగ్రీతో పాటు పని అనుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 18-04-2024 **వెబ్‌సైట్:** https://www.nitttrchd.ac.in/index.php

కొచ్చిన్ షిప్‌యార్డులో..

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్.. పోర్ట్‌బ్లేయర్, అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లోని షిప్ రిపేర్ యూనిట్ (సీఏఎన్ఎస్ఆర్‌యూ)ల్లో ఒప్పంద ప్రాతిపదికన 7 సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (మెకానికల్): 04 పోస్టులు
2. సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (ఎలక్ట్రికల్): 02 పోస్టులు
3. సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (ఇన్‌స్ట్రుమెంటేషన్): 01 పోస్టు
అర్హత: 60 శాతం మార్కులతో మెకానికల్/ ఎలక్ట్రికల్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణత. షిప్ బిల్డింగ్/ షిప్ రిపేర్/ మెరైన్ రిపేర్‌ల్లో కనీసం నాలుగేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూలతో.
దరఖాస్తు ఫీజు: రూ.400. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 12-04-2024.
వెబ్‌సైట్: https://cochinshipyard.in/

ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీలో 63 ఇంజినీర్లు

దిల్లీలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ) గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ 63 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
★ ఇంజినీర్ (ఆర్ఈ- సివిల్): 20 ★ ఇంజినీర్ (ఆర్ఈ- ఎలక్ట్రికల్): 29 ★ ఇంజినీర్ (ఆర్ఈ- మెకానికల్): 09 ★ ఎగ్జిక్యూటివ్ (ఆర్ఈ- హెచ్ఆర్): 01 ★ ఇంజినీర్ (ఆర్ఈ- సీడీఎం): 01 ★ ఎగ్జిక్యూటివ్ (ఆర్ఈ- ఫైనాన్స్): 01 ★ ఇంజినీర్ (ఆర్ఈ- ఐటీ): 01★ ఎగ్జిక్యూటివ్ (ఆర్ఈ- కార్పొరేట్ కమ్యూనికేషన్): 01 **అర్హత:** సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి. **వయసు:** 30 ఏళ్లు మించరాదు.
జీతం: నెలకు రూ.83,000.
దరఖాస్తు ఫీజు: రూ.500. ఎస్సీ, ఎస్టీ, మహిళలు, దివ్యాంగులకు ఫీజు లేదు.
దరఖాస్తుకు చివరి తేదీ: 13-04-2024.
వెబ్‌సైట్: https://ntpcrel.co.in/

బలహీన మార్కెట్‌లో బలమైన ఆయుధాలు!

ఉద్యోగ మార్కెట్ ఉవ్వెత్తున ఎగసిపడుతున్నప్పుడు కొలువులు తెచ్చుకోవడం ఎవరికైనా తేలికే. కానీ మార్కెట్ మందగమనంలో ఉన్నప్పుడే కంపెనీలను ఒప్పించి ఉద్యోగం సాధించుకోవడం నిజమైన విజయం. అందుకు నేర్చుకునే సామర్థ్యం (ఎబిలిటీ టు లెర్న్)తో కొత్త దృక్కోణంలో (డిఫరెంట్ అవుట్‌లుక్) త్వరగా ఇమిడిపోగలిగితే (క్విక్ అడాప్టబిలిటీ) ఉద్యోగార్థికి అద్భుతంగా ఉపకరిస్తుంది. ఈ మూడు అంశాలే ఆయుధాలై నిస్తేజ మార్కెట్‌లోనూ విస్తుపోయే విజయాలను అందిస్తాయి!



దేశ ఉద్యోగ అక్షయపాత్ర అయిన ఐటీ రంగం గురించి రోజూ నిరుత్సాహపూరిత వార్తలు వస్తున్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరంలో అంటే 2025 మార్చి వరకూ ఈ రంగంలో ఉద్యోగాలు మందగిస్తాయనేది సారాంశం. భారతీయ సంస్థలకు భారీ ఆర్డర్లు ఇచ్చే అమెరికా, కెనడా, యూరప్‌ల్లో ప్రతికూల పరిస్థితులే ఇందుకు కారణమని నివేదికలు వస్తున్నాయి. అధిక ద్రవ్యోల్బణం, వడ్డీరేట్లతో సతమతమవుతున్న అక్కడి కంపెనీలు విస్తరణ విషయంలో అప్రమత్తంగా ఉండటంతో కొత్త ప్రాజెక్టుల రూపంలో మన సంస్థలకు ఆర్డర్లు రాక నూతన నియామకాల జోష్ తగ్గుతుందని ఈ రంగ నిపుణులు సూచిస్తున్నారు.

నియామకాల తగ్గుదల ఘంటికలు ఇప్పటికే కళాశాలలు, విశ్వవిద్యాలయాల ప్రాంగణాల్లో మోగుతున్నాయి. రుతుపవనాలకోసం రైతు ఆశగా ఆకాశంవైపు చూస్తున్నట్టే క్యాంపస్ ప్లేస్‌మెంట్లు చేసుకునే కంపెనీల ఆగమనం కోసం విద్యాసంస్థల యాజమాన్యాలు ఎదురుచూస్తున్నాయి. నియామకాలకోసం ఆలస్యంగా వచ్చినా, గతంలోలాగా పందలకొద్దీ ఫ్రెషర్స్‌ను ఊడ్చుకెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. ప్రతి ఎంపికనూ తూకం వేసినట్టు జాగ్రత్తగా చూసుకుంటున్నాయి. కంపెనీలో ఉద్యోగుల సంఖ్య పెంచేలా నియామకాలు చేసే వ్యూహాన్ని మార్చి కంపెనీ విలువ జోడించే తాజా అభ్యర్థుల కోసం కాగడాలు పెట్టి వెతుకుతున్నాయి. ఈ తరుణంలో ఆదుకునే బలమైన మూడు ఆయుధాలపై ఉద్యోగార్థులు దృష్టి పెట్టాలి.

1. విభిన్న ఆలోచనా దృక్పథం

చెట్టుకింద కూర్చుంటే చటుక్కున నెత్తిన యాపిల్ పండు పడితే... తల బొప్పి కట్టిందేమోనని తడుముకోలేదు. అయాచితంగా పండు దొరికింది కదాని ఆరగించడానికి ఉపక్రమించలేదు. 'యాపిల్ కిందికే ఎందుకు పడింది, పైకి ఎందుకు పోలేదు?' అని ఆలోచించినందుకే న్యూటన్ గతించి మూడొందల ఏళ్లవుతున్నా గుర్తుపెట్టుకున్నాం.

కంప్యూటర్లు కార్యాలయాలకే అన్న దృష్టి ఉన్న ఏడో దశకంలో పర్సనల్ కంప్యూటర్ ఆలోచనను ఆవిష్కరించారు స్టీవ్ జాబ్స్. ఆపై అరచేతిలో ఇమిడే మొబైల్‌నే మినీ కంప్యూటర్‌గా మార్చేసి టెలికమ్యూనికేషన్ ఆద్యుల్లో ఒకరిగా, యాపిల్ ఉత్పత్తుల సృష్టికర్తగా కలకాలం గుర్తుండేలా చేసింది ఆయన వినూత్న ఆలోచనా సరళే.

రెండు దశాబ్దాల కిందట గూగుల్‌లోకి అడుగిడిన సుందర్ పిచాయ్ రెండు లక్షలమంది ప్రత్యక్ష ఉద్యోగులున్న కంపెనీ సీఈఓ ఎలా అయ్యారు? ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఇంజినీరింగ్ చేసినందువల్లనో, స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఎంఎస్ చదవడం వల్లనో, యూనివర్సిటీ ఆఫ్ పెన్‌సిల్వేనియాలో ఎంబీఏ చేసినందువల్లనో కాదు. వీటన్నింటిని మేళవించిన మేలైన దృక్పథంతో గూగుల్ క్రోమ్, ఓఎస్, జీమెయిల్స్, మ్యాప్స్ లాంటి మేటి సేవలను ఆవిష్కరించినందుకే ఉన్నత పీఠం ఆయన్ను వరించింది.

ఎంపిక చేసుకునే అందరూ సత్యనాదెళ్ల, సుందర్ పిచాయ్‌లు కావాలని ఏ కంపెనీ కోరుకోదు. తీసుకున్న ఉద్యోగి అందరిలో ఒకడిగా మిగిలిపోకుండా ముందుండి నడిపించే వాడిగా రాణించాలనుకుంటుంది. దీనికి కావలసింది విభిన్న ఆలోచనా దృక్పథం. సాధారణంగా ప్రాంగణ నియామకాల సమయంలో అందరికంటే కాస్త భిన్నంగా ఆలోచించే స్వభావంగల అభ్యర్థి కంపెనీ ప్రతినిధులను సూదంటురాయిలా ఆకర్షిస్తాడు. టెక్నికల్ రౌండ్‌లోనో, ప్రాజెక్టువర్క్‌ను ప్రజెంట్ చేయడంలోనో, హెచ్ఆర్ రౌండ్‌లోనో చివరికి క్యాంపస్‌లో మూడు నాలుగేళ్లలో పాల్గొన్న కార్యక్రమాల వల్లనో అభ్యర్థి ఆకట్టుకుంటాడు. నియామకాలు తగ్గుముఖం పట్టినా ఇలాంటివారిని ఏ కంపెనీ చేజేతులా వదులుకోదు.

ఉపయోగాలేమిటి?

భిన్న దృక్కోణం ఉన్నవారు ప్రతి విషయాన్నీ సానుకూలంగా చూస్తారు. ప్రతికూల ఆలోచనలు తమను తాకనీయరు. ఉదాహరణకు ప్రాంగణ నియామకాల్లో ఒకవేళ తక్కువ ప్యాకేజీ ఆఫర్ చేస్తే మిగతావారు నిరాశ చెందుతారు. తప్పని పరిస్థితుల్లో ఉద్యోగంలో చేరినా 'ఇదీ ఒక జాబేనా' అన్న ధోరణిలో ఉంటారు. కానీ సానుకూల దృష్టి ఉన్న ఉద్యోగార్థి మాత్రం తనకు ఎటువంటి అనుభవం లేకుండా అందివచ్చిన అవకాశం కాబట్టి నేర్చుకునేందుకు మార్గంగా పరిగణిస్తాడు.

- పనిలో ప్రతి విషయాన్నీ భిన్నంగా చూసే అలవాటు వల్ల ఎంతో ఉత్సాహంగా ఉన్న భావన ఏర్పడుతుంది. హై ఎనర్జీ కారణంగా పనితీరు మిగతావారికంటే ఎంతో మెరుగ్గా ఉంటుంది. ఇది టీమ్ లీడర్స్‌తో పాటు పనితీరు ఎప్పటికప్పుడు మదింపు చేసేవారి దృష్టికీ వెళుతుంది.
- ఈ తరహా ఆలోచనా దృక్పథం ఉన్నవారు సహజంగా అందరితో మంచి సంబంధాలు ఏర్పరచుకుంటారు. టీమ్ సభ్యులతో సహా తమ పనికి సంబంధించిన వివిధ సమాంతర బృందాలతో సత్సంబంధాల కారణంగా మంచి పనితీరు చూపగలుగుతారు.
- ఈ కోవకు కూడా చెందిన ఉద్యోగికి మంచి సామర్థ్యం ఉంటుంది. చొరవతో తన పరిమితి వరకు నిర్ణయాలు వేగంగా తీసుకోగలగడం కంపెనీకి లాభిస్తుంది.
- పరిస్థితులను ఆకళింపు చేసుకొని, సానుకూలంగా స్పందిస్తూ కొత్తగా ఆలోచించేవారికి పని వాతావరణంలో ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించగలిగే సామర్థ్యం ఏర్పడుతుంది.
- నవ కల్పనకు నూతన ఆలోచనా విధానం దారితీస్తుంది. ఒక పనిని 'ఇలాగే ఎందుకు చేయాలి? మరోలా ఎందుకు చేయకూడ'దన్న తార్కిక ఆలోచన కొత్త మార్గాలను చూపుతుంది. మూస ధోరణికి స్వస్తి చెప్పి నవకల్పనలకు దోహదపడుతుంది.

2. నేర్చుకునేందుకు సంసిద్ధత

మార్కెట్ పరిస్థితులు సానుకూలంగా లేనప్పుడు నియామకాలకు ఎదురుగాలులు వీస్తుంటే అభ్యర్థికి ఆయుధంగా వినియోగపడే లక్షణం నేర్చుకునే సామర్థ్యం. నేర్చుకునే లక్షణాన్ని తరగతి గదుల్లోనే వదిలేసి వచ్చేవారిని కంపెనీలు స్వాగతించవు. సాంకేతికత వేగంగా మారుతున్న తరుణంలో పాఠ్యపుస్తకాల పరిజ్ఞానం సరిపోదు. కంపెనీలు ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీలకు మారిపోతుంటాయి. అందుకు తగ్గట్టు ప్రతి ఉద్యోగీ కొత్త సాంకేతిక పరిజ్ఞానంలో తయారవ్వాలని కంపెనీలు కోరుకుంటాయి. ఇలాంటివారి కోసమే కంపెనీ ప్రతినిధులు ప్రాంగణ ఎంపికల సమయంలో పరిశీలిస్తుంటారు.

- కొత్త విషయాలు నేర్చుకోవాలంటే తగిన మానసిక సంసిద్ధత ఉండాలి. పనికి సంబంధించినవే అని కాకుండా సహజంగానే కొత్త విషయాలు తెలుసుకోవాలి, నేర్చుకోవాలి అన్న ఆసక్తి ఉన్నవారి అవసరం కంపెనీలకు ఉంటుంది.
- నూతన విషయాలపై దృష్టి పెట్టాలంటే ఏకాగ్రత ఉండాలి. ఎంతగా ఏకాగ్రత, ఆసక్తి వుంటే అంత త్వరగా కొత్త విషయాలు నేర్చుకోగలుగుతారు. కృత్రిమ మేధ కొత్త టెక్నాలజీ. దీన్ని ఏకాగ్రతతో నేర్చుకోగలిగితే మిగతావారికంటే ముందుంటారు.

ఎలా పెంపొందించుకోవాలి?

- కొత్త అంశాలపై జిజ్ఞాస పెంచుకునేందుకు ప్రయత్నించాలి. ఏ నూతన విషయం మన దృష్టికి వచ్చినా దాని గురించి ఎంతో కొంత తెలుసుకునే ప్రయత్నం చేయాలి.
- ఏదీ అయాచితంగా లభించదు. ఎబిలిటీ టు లెర్న్ అనే లక్షణం పెంపొందించుకోవాలంటే సహనం అనే పెట్టుబడి పెట్టాలి. కొత్త సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకునే క్రమంలో అవాంతరాలు వస్తాయి. వాటిని అధిగమించగల ఓర్పు అలవర్చుకోవాలి.
- నూతన విషయాలను నేర్చుకోవడం అనేది ఒక సామర్థ్యంగా చేసుకోవాలి. నేర్చుకున్న విషయం వెంటనే కెరియర్లో ఉపయోగపడదు. కానీ నేర్చుకోవడం ద్వారా వచ్చే ఫలితాలకోసం కొంతకాలం నిరీక్షించాలి. లేటెస్ట్ టెక్నాలజీలను నేర్చుకొని సిద్ధంగా ఉంటే అవి అవసరమైన సమయంలో కంపెనీకి అభ్యర్థి విలువైన ఆస్తిగా కనిపిస్తాడు.

3. త్వరగా ఇమిడిపోవడం

దీన్నే కంపెనీల పరిభాషలో అడాప్టబిలిటీ అంటున్నారు. కంపెనీ ప్రాథమ్యాల్లోని ఏ అంశాన్నయినా ఉద్యోగార్థి తక్షణం ఆమోదించి, స్వీకరించే మనస్తత్వంతో ఉండాలి.

కొత్త పరిస్థితులకూ, పని వాతావరణానికీ త్వరగా అలవాటు పడాలి. అసలు వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉండాలి. కంపెనీ తమ అవసరాల రీత్యా ఉద్యోగ ప్రదేశాన్ని ఒక నగరం నుంచి మరో నగరానికి మార్చవచ్చు. ఒకే చోట ఒక విభాగం నుంచి మరొక విభాగానికి పంపించవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో సానుకూలంగా స్పందించడం, కొత్త పరిస్థితులకు అనుగుణంగా సర్దుకుపోవడం, కొత్త టీమ్స్‌తో సమన్వయంతో పనిచేయడం ఒక సామర్థ్యంగా కంపెనీలు చూస్తున్నాయి.

ముఖ్యంగా కంపెనీలు పోటీ వాతావరణంలో తరచూ కొత్త టెక్నాలజీలకు మారుతుంటాయి. దీనివల్ల నూతన ప్రాజెక్టులనూ కంపెనీలు కైవసం చేసుకుంటాయి. అలాంటప్పుడు ఉద్యోగులు కొత్త సాంకేతికతను తక్కువ కాలంలో నేర్చుకోవాలని కోరుకుంటాయి. కొత్త టెక్నాలజీతో త్వరగా 'సింక్' అయిపోయిన ఉద్యోగులను యాజమాన్యం గుర్తిస్తుంది. అయితే ఇటువంటి లక్షణం గల వారికోసం కంపెనీ ప్రతినిధులు ప్లేస్‌మెంట్స్‌కి వచ్చినప్పుడు పరిశీలిస్తుంటారు.

- మార్పును నిరోధించడం చాలా మందికి ఒక అలవాటుగా ఉంటుంది. మార్పును అంగీకరించాలంటే కొత్త విషయాలు నేర్చుకోవాలి. ఇదొక బాధాకరమైన ప్రక్రియగా భావించి మార్పును వ్యతిరేకిస్తారు. కానీ ప్రతి మార్పూ కష్టంగా ఉండదు. ఒకవేళ ఉన్నా సాధనతో సులభతరమవుతుంది. అందుకే ఏ కొత్త విషయాన్నయినా యథాతథంగా స్వీకరించాలి. ముందే కష్టమనుకుంటే నిరోధించాలనిపిస్తుంది.
- మార్పును యథాతథంగా స్వీకరించాక, దాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. చాలా సందర్భాల్లో అప్పుడు అది అనుకున్నంత కష్టం కాదని తేలుతుంది.
- కొత్త విషయాలను తెలుసుకుంటూ, చిన్న చిన్న కొత్త సాంకేతికతలను అవసరం ఉన్నా లేకపోయినా నేర్చుకుంటుంటే నూతన విషయాలపట్ల సహజంగానే జిజ్ఞాస ఏర్పడుతుంది. ఏ విషయాన్నయినా సానుకూలంగా స్వీకరించి అందుకు అనుగుణంగా తమను తాము మలచుకోవడం అభ్యర్థికి అలవాటుగా మారుతుంది.

– యస్.వి. సురేష్
సంపాదకుడు, ఉద్యోగ సోపానం

రిమోట్ సెన్సింగ్ సెంటర్‌లో అవకాశాలు

తాత్కాలిక ప్రాతిపదికన 71 రిసెర్చ్ సిబ్బంది నియామకానికి ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (హైదరాబాద్) దరఖాస్తులు కోరుతోంది. రాత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు.

అభ్యర్థులను తాత్కాలిక ప్రాతిపదికన ఏడాది కాలానికి ఎంపిక చేసి ప్పటికీ ప్రాజెక్టు అవసరాలు, అభ్యర్థుల పనితీరు ఆధారంగా పొడిగించే అవకాశం ఉంటుంది.

1. **రిసెర్చ్ సైంటిస్ట్-20:** ఈ పోస్టులు వివిధ విభాగాల్లో ఉన్నాయి. గరిష్ఠ వయసు 28 ఏళ్లు.
   - ✪ ఎమ్మెస్సీ ఇన్ జియాలజీ/ అప్లైడ్ జియాలజీ/ తత్సమాన కోర్సు పూర్తిచేయాలి. ఫిజిక్స్/ మేథమెటిక్స్/ జియాలజీ తప్పనిసరి సబ్జెక్టులుగా బీఎస్సీ ఉత్తీర్ణత అవసరం.
   - ✪ ఎంఈ/ ఎంటెక్ ఇన్ రిమోట్ సెన్సింగ్ అండ్ జీఐఎస్/ జియోఇన్ఫర్మాటిక్స్ చేయాలి. ఏదైనా బ్రాంచ్‌తో బీఈ/ బీటెక్ పాసవ్వాలి.
2. **ప్రాజెక్ట్ సైంటిస్ట్-2-6:** ఎంఈ/ఎంటెక్ ఇన్ అండ్ జీఐఎస్/ జియోఇన్ఫర్మాటిక్స్/తత్సమాన కోర్సు. బీఈ/బీటెక్ ఇన్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ జియోఇన్ఫర్మాటిక్స్ పాసవ్వాలి. గరిష్ఠ వయసు 35 సంవత్సరాలు.
3. **ప్రాజెక్ట్ సైంటిస్ట్-బి-4:** బీఈ/బీటెక్ ఇన్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ తత్సమాన కోర్సు పూర్తిచేయాలి. గరిష్ఠ వయసు 35 సంవత్సరాలు.
4. **ప్రాజెక్ట్ అసోసియేట్-1-2:** ఎమ్మెస్సీ ఇన్ రిమోట్ సెన్సింగ్/ జీఐఎస్, బీఎస్సీ పూర్తిచేయాలి.
5. **ప్రాజెక్ట్ అసోసియేట్ 2-12:** ఎంఈ/ ఎంటెక్ ఇన్ జియోఇన్ఫర్మాటిక్స్/ తత్సమాన కోర్సు. బీఈ/బీటెక్ ఇన్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ జియోఇన్ఫర్మాటిక్స్ పాసవ్వాలి.
   - ✪ ఇండస్ట్రియల్ అండ్ అకడమిక్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
6. **జూనియర్ రిసెర్చ్ ఫెలో-27:** వివిధ విభాగాల్లో ఈ పోస్టులు ఉన్నాయి. సబ్జెక్టుల స్పెషలైజేషన్‌లో తేడాలు ఉంటాయి. గరిష్ఠ వయసు 28 సంవత్సరాలు.
   - ✪ వాటర్ రిసోర్సెస్ స్పెషలైజేషన్‌తో ఎంఈ/ ఎంటెక్ (సివిల్ ఇంజినీరింగ్).. బీఈ/బీటెక్ ఇన్ సివిల్ ఇంజినీరింగ్/ అగ్రికల్చర్ ఇంజినీరింగ్ ఉత్తీర్ణులవ్వాలి.
   - ✪ ఎంఈ/ ఎంటెక్ ఇన్ రిమోట్ సెన్సింగ్ అండ్ జీఐఎస్/ జియోఇన్ఫర్మాటిక్స్/తత్సమాన కోర్సు, బీఎస్సీ ఇన్ అగ్రికల్చర్ పాసవ్వాలి.
   - ✪ ఓపెన్, డిస్టెన్స్ లెర్నింగ్ విధానంలో ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసినవారు దరఖాస్తుకు అనర్హులు.

పోస్టులను బట్టి గరిష్ఠ వయసులో తేడాలు ఉంటాయి. ఓబీసీలకు మూడేళ్లు, ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్ల సడలింపు ఉంటుంది. దరఖాస్తు ఫీజు లేదు.

ఎంపిక: విద్యార్హతల ఆధారంగా దరఖాస్తుల స్క్రీనింగ్ నిర్వహించి ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు.
- ✪ ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వస్తే.. హైదరాబాద్‌లో రాత పరీక్ష నిర్వహించి షార్ట్‌లిస్టింగ్ చేస్తారు. ఈ పరీక్షను అభ్యర్థుల షార్ట్‌లిస్టింగ్ కోసమే నిర్వహిస్తారు. దీంట్లో సాధించిన మార్కులను తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకోరు. ఇంటర్వ్యూలో చూపిన ప్రతిభ ఆధారంగానే తుది ఎంపిక ఉంటుంది.
- ✪ ఇంటర్వ్యూ సమాచారాన్ని అభ్యర్థుల ఈమెయిల్‌కు తెలియజేస్తారు.

గమనించాల్సినవి

- ✪ తాత్కాలిక ప్రాతిపదికన ఏడాది కాలానికి ఉద్యోగంలోకి తీసుకుంటారు. అభ్యర్థి పనితీరు, ప్రాజెక్టు అవసరాల నిమిత్తం దీన్ని పొడిగించే అవకాశం ఉంటుంది.
- ✪ విదేశీ యూనివర్సిటీల్లో డిగ్రీలు పూర్తిచేసిన అభ్యర్థులు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ జారీచేసిన ఈక్వివలెన్సీ సర్టిఫికెట్‌ను దరఖాస్తు లేదా ఇంటర్వ్యూ సమయంలో సమర్పించాలి.
- ✪ ఒకటికంటే ఎక్కువ పోస్టులకు అర్హతలు ఉన్న అభ్యర్థులు కావాలనుకుంటే పోస్టుల వారీ విడిగా దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎంపికైనవారిని షాద్‌నగర్ (రంగారెడ్డి), జీడిమెట్ల/ బాలానగర్ (హైదరాబాద్)లోని ఎన్ఆర్ఎస్‌సీ క్యాంపస్‌లలో; నాగ్‌పుర్, న్యూదిల్లీ, కోల్‌కతా, జోధ్‌పుర్, బెంగళూరుల్లోని రిమోట్ సెన్సింగ్ సెంటర్‌లలో నియమిస్తారు.

- ✪ ఎంపికైన అభ్యర్థులకు ఆకర్షణీయమైన వేతనంతోపాటు, అదనపు ప్రోత్సాహకాలూ ఉంటాయి. జూనియర్ రిసెర్చ్ ఫెలోగా ఎంపికైనవారు ఆసక్తి ఉంటే పీహెచ్‌డీ కూడా చేసుకోవచ్చు. అంతర్జాతీయ జర్నల్స్ అందుబాటులో ఉండే గ్రంథాలయ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు.

దరఖాస్తుకు చివరి తేదీ: 08.04.2024
వెబ్‌సైట్: www.nrsc.gov.in

ఎంఏ ఎడ్యుకేషన్ చేశాక..

ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) నుంచి ఎంఏ (ఎడ్యుకేషన్) పూర్తిచేశాను. దీంతో ఉద్యోగావకాశాలు ఎలా ఉంటాయి? - రమేష్ బండారి

■ ఎంఏ ఎడ్యుకేషన్ చదివినవారికి గతంలో ఉపాధ్యాయ ఉద్యోగాలకు అర్హత ఉండేది. కాలక్రమేణా డీఈడీ, బీఈడీ చేసినవారికి మాత్రమే ఉపాధ్యాయ ఉద్యోగాలకు అర్హత కల్పించారు. ఒడిశా లాంటి కొన్ని రాష్ట్రాల్లో డిగ్రీ స్థాయిలో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులతో పాటు ఎడ్యుకేషన్‌ను కూడా ఒక సబ్జెక్టుగా బోధిస్తున్నారు. అలాంటి కళాశాలల్లో ఎంఏ ఎడ్యుకేషన్‌తో పాటు నెట్/ సెట్/ పీహెచ్‌డీ అర్హతతో డిగ్రీ కళాశాల అధ్యాపకులుగా స్థిరపడవచ్చు. కానీ తెలుగు రాష్ట్రాల్లో డిగ్రీ స్థాయిలో ఎడ్యుకేషన్ కోర్సు అందుబాటులో లేదు. మీకు ఎంఏ ఎడ్యుకేషన్‌తో పాటు, మరో సంబంధిత సబ్జెక్టులో పీజీ, బీఈడీ, ఎడ్యుకేషన్‌లో నెట్/ సెట్ ఉత్తీర్ణత సాధిస్తే, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో అధ్యాపక ఉద్యోగాలకు అర్హులు అవుతారు.

ఎంఏ ఎడ్యుకేషన్ చదివినవారికి ప్రత్యేకమైన ఉద్యోగావకాశాలు లేవు. దీన్ని మరో పీజీ సబ్జెక్టుగా మాత్రమే పరిగణించి, ఉద్యోగ ప్రయత్నాలు చేయవచ్చు. విద్యా రంగానికి సంబంధించిన స్వచ్ఛంద సేవాసంస్థల్లో కొలువుల కోసం ప్రయత్నించవచ్చు. ఎడ్యుకేషన్ టెక్నాలజీలో అదనపు కోర్సులు చేసి ఎడ్యుటెక్ కంపెనీల్లోనూ, సైకాలజీలో అదనపు కోర్సులు చేసి విద్యాసంస్థల్లోనూ కౌన్సెలర్‌గా ఉద్యోగ ప్రయత్నాలు చేయవచ్చు. **- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్,** కెరియర్ కౌన్సెలర్

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: ప్రైమ్ ఇన్ఫోసర్వ్
స్టైపెండ్: నెలకు రూ.5,000
నైపుణ్యాలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఇన్‌డిజైన్, ఫొటోషాప్, కోరల్‌డ్రా
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5
☛ internshala.com/i/0cac64

హ్యూమన్ రిసోర్సెస్

సంస్థ: అడోర్
స్టైపెండ్: నెలకు రూ.2,000
నైపుణ్యాలు: ఇంగ్లిష్‌లో మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5
☛ internshala.com/i/34e20b

ప్రొడక్ట్ మార్కెటింగ్

సంస్థ: పాజ్
స్టైపెండ్: నెలకు రూ.1,000-10,000
నైపుణ్యాలు: కంటెంట్ మార్కెటింగ్, ఇంగ్లిష్‌లో మాట్లాడటం, మార్కెట్ అనాలిసిస్, మార్కెటింగ్ కాంపైన్స్, ప్రొడక్ట్ స్ట్రాటజీ, సేల్స్, సేల్స్ పిచ్
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5
☛ internshala.com/i/8ca4f8

ఏవి-ఎంఎల్-సబ్జెక్ట్ మేటర్ ఎక్స్‌పర్ట్

సంస్థ: హౌస్ ఆఫ్ కౌటన్
స్టైపెండ్: నెలకు రూ.12,000-30,000
నైపుణ్యాలు: డేటా సైన్స్, డేటా స్ట్రక్చర్స్, డీప్ లెర్నింగ్, మెషిన్ లెర్నింగ్, నాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, న్యూరల్ నెట్‌వర్క్స్, పైతాన్
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5
☛ internshala.com/i/7c2e43

గేమ్ డెవలప్‌మెంట్

సంస్థ: గేమ్‌స్టాక్.ఇన్
స్టైపెండ్: నెలకు రూ.10,000-12,000
నైపుణ్యాలు: బ్లెండర్ 3డీ, సీ#, జావాస్క్రిప్ట్, యూనిటీ 3డీ, యూనిటీ ఇంజిన్, అన్‌రియల్ ఇంజిన్
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5
☛ internshala.com/i/955c79

ఆపరేషన్స్

సంస్థ: హైర్‌కోషెంట్
స్టైపెండ్: నెలకు రూ.8,000
నైపుణ్యాలు: అడ్వాన్స్‌డ్ ఎక్సెల్, ఇంగ్లిష్‌లో మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్
**